# Church Of Christ Worship Songs 12 Nov 2023 Now

## Find Comfort and Strength in Our Church of Christ Worship Songs

**107**

**పల్లవి : జీవితమంతా నీప్రేమగానం-ప్రణుతింతుమో యేసు ప్రభువా**
**ప్రచురింతు మేము నీ కీర్తిన్ - ఆనంద గానంబుతో**

1. సర్వ సమయములలో నీస్తుతి గానం-ఎల్లవేళల యందు నీ నామ ధ్యానం
మాకదియే మేలు ఈ జీవితమున - స్తుతియింతుమో రక్షకా ॥జీవిత॥

2. సృష్టి నంతటిని నీ మాట చేత - సృజియించితివిగా మా దేవ దేవా
నీ ఘనమగు మహిమన్ వర్ణింప తరమా-స్తుతియింతుమో రక్షకా ॥జీవిత॥





3. కలుషాత్ములమైన మా కొరకు నీ-విలువైన ప్రాణంబు నర్పించితివిగా
కలువరి గిరిపై చూపిన ప్రేమన్ - స్తుతియింతుమో రక్షకా॥జీవిత॥

**308**

**పల్లవి : యెహోవా నాకు వెలుగయ్యె - యెహోవా నాకు రక్షణయ్యె**
**నా ప్రాణ దుర్గమయ్యె - నేను ఎవరికి ఎన్నడు భయపడను**

1. నా తండ్రియు - నా తల్లియు ఒక వేళ మరచినను
ఆపత్కాలమందు - చేయి విడువకను
యెహోవా నన్ను - చేరదీయును ॥యెహోవా॥

2. నా కొండయు - నా కోటయు నా ఆశ్రయము నీవే
నేనెల్లప్పుడు-ప్రభు సన్నిధిలో
స్తుతిగానము-చేసెదను ॥యెహోవా॥

3. నాకు మార్గమును - ఉపదేశమును ఆలోచన అనుగ్రహించె
నీ ఆజ్ఞలలో-జీవించుటకు
కృపతో నింపి-కాపాడుము ॥యెహోవా॥



CHURCH OF CHRIST WORSHIP SONGS

**Experience the Love of Christ Through Our Worship Songs**

Advertisements